**Eenadu**

# నవంబరు 19 నుంచి ఎస్సై తుది పరీక్షలు

ఈనాడు, హైదరాబాద్: ఎస్సై తుది పరీక్షలను నవంబరు 19, 20 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు నియామక మండలి వెల్లడించింది. ఈ మేరకు మండలి ఛైర్మన్ పూర్ణ చంద్రరావు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సివిల్, సాయుధ, ప్రత్యేక పోలీసు, కమ్యూనికేషన్స్ తదితర విభాగాల్లో ఎస్సై నియామకాలకు సంబంధించి ఈ సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీన నియామక మండలి ప్రకటన విడుదల చేసింది. దీనికి సంబంధించి ప్రాథమిక రాత పరీక్ష, దేహదారుఢ్య పరీక్షలు ఇదివరకే పూర్తయ్యాయి. వీటిలో ఉత్తీర్ణులైన వారికి తుది పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థులు పరీక్షకు వారం రోజుల ముందు నుంచి తమ హాల్‌టిక్కెట్లు మండలి వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**పరీక్ష ప్రణాళిక**

| తేదీ | సమయం | పరీక్ష |
|---|---|---|
| 19-11-16 | ఉదయం 10 - ఒంటిగంట | అర్థమెటిక్, టెస్ట్ ఆఫ్ రీజనింగ్/ మెంటల్ ఎబిలిటీ -బహుళ ఐచ్ఛిక |
| 19-11-16 | మధ్యాహ్నం 2.30 - 5.30 | జనరల్ స్టడీస్ - బహుళ ఐచ్ఛిక |
| 20-11-16 | ఉదయం 10 - ఒంటిగంట | ఇంగ్లిష్ - వ్యాసరూప |
| 20-11-16 | మధ్యాహ్నం 2.30 - 5.30 | తెలుగు/ఉర్దూ - వ్యాసరూప ఎస్సై (కమ్యూనికేషన్స్) |
| 27-11-16 | ఉదయం 10 - ఒంటిగంట | సాంకేతిక ప్రశ్నపత్రం - బహుళ ఐచ్ఛిక ఎస్సై (పోలీసు రవాణా సంస్థ) |
| 27-11-16 | మధ్యాహ్నం 2.30 - 5.30 | సాంకేతిక ప్రశ్నపత్రం - బహుళ ఐచ్ఛిక |